జమీన్ రైతు

సంస్థాపకులు నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక ]

# ముఖ్యమంత్రి సంకల్పం

## ...లో హర్షం: వృద్ధులకు, విద్యార్థులకు, చిత్రపారిశ్రామికులకు శుభవార్త!



పర్యటన. అందులో మన ముఖ్యమంత్రి గారి ఆలోచన, గుజరాత్ ప్రధానమంత్రి ఆలోచనలు తక్కినవారి విశేషంగా ఆకర్షించినట్లుంది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈనెల 1న ఆదిలాబాద్‌జిల్లా పర్యటనతో తన ఆలోచనను కార్యరూపంలో ఉంచబోతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రస్తుతం ముఖ్యమంత్రి దృష్టికి రావటంలేదని; వారి దృష్టికి పోయిన అక్రమ విషయాలపై వారు కఠినంగా, నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నారని; అందువల్ల వారే ప్రతిజిల్లాలో పదిరోజులపాటు పర్యటించడంవల్ల ఇటు పాలనలో గొప్ప మార్పు వచ్చి, రాష్ట్రంలో ఒక నూతన వాతావరణము ఏర్పడవచ్చునని అభిజ్ఞులు ఆశిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఈ పర్యటనలు ప్రజలకు మేలుచేకూర్చగలవనేనమ్మవచ్చు.

గుజరాత్‌లో బల్వంతరాయ్ మెహతా మంత్రివర్గంలో ప్రధానమంత్రిగావున్న శ్రీ హితేంద్రదేశాయ్, శివరాజ్ మెహతా మంత్రాంగంలో రివిన్యూమంత్రిగా వున్న వ్యక్తి పర్యటనలద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకొని, సమస్యలు ఎక్కడి కక్కడ పరిష్కరించేపద్ధతిని ప్రయోగాత్మకంగా అమలుజరుపగా, సత్ఫలితాలు కలిగాయని తెలుస్తున్నది. ఈ విషయంలో తామనుసరించిన కార్యక్రమాన్ని శ్రీ హితేంద్రదేశాయ్ ముఖ్యమంత్రుల సమావేశంలో వివరించారట. గుజరాత్ ప్రభుత్వము, జిల్లా కలెక్టర్లనుగూడా ఆ విధంగానే తాలూకాలలో పర్యటించి, వారి మంచిచెడ్డలు, సాధకబాధకాలు విచారించి, మంత్రులు పరిష్కరించే పద్ధతిలోనే వాటిని పరిష్కరించవలసిందిగాగూడా కలెక్టర్లను ఆదేశించిందట. ఇది నెల్లూరుజిల్లాకు క్రొత్త గాదు. ప్రభుత్వ ఆదేశం లేకపోయినా కలెక్టరు శ్రీ రాజగోపాల్ ఈ మార్గాన్ని అనుసరించి అవశ్యప్రాయులైనారు. రాష్ట్రంలోని ప్రతిజిల్లా కలెక్టరు ఆ విధంగా చేయటం బాగుంటుంది.

మొత్తానికి 'సోషలిజం - డెమొక్రసీ' పరిష్కారంగా, ప్రజలతో మంత్రుల ప్రత్యక్ష సంబంధ పర్యటనలు ఇక పాపులర్ కాగలవు!

* * *

ఆంధ్రప్రభుత్వం కొన్ని ఉత్తమ సాంఘిక సహాయ చర్యలను; ఆంధ్రరాష్ట్ర చలనచిత్ర పరిశ్రమను ఆకర్షించే చర్యలను తీసుకున్నది. ఈ విషయాలలో ప్రభుత్వ గౌరవ, శ్రద్ధ ప్రశంసనీయాలు.

ఇంతవరకు వృద్ధాప్య పింఛనుల క్రింద ఏటా 4 లక్షల రూపాయలు ఖర్చుచేస్తోంది; ఇప్పుడు ఆ మొత్తం ఒక్కసారి 25 లక్షలకు పెంచబడింది. ఇదివరకు 65 ఏండ్లు నిండినవృద్ధులకే ఆ సహాయ వృత్తి లభించేది; ఇప్పుడు ఆ వయోపరిమితి 60 కి తగ్గించబడింది. ఆ సహాయవృత్తిని మనియార్డరు ఖర్చును తామేభరించి, ప్రభుత్వమే నేరుగా వారికి పంపివేస్తుంది.

ఎస్. ఎస్. ఎల్. సి. వరకు బాలికలు అందరికి ఉచిత విద్యాసౌకర్యం కల్గించుటకు కోటి రూపాయలు కేటాయించబడింది. ప్రస్తుతం మూడవఫారం వరకు మాత్రం ఉచితవిద్య లభిస్తున్నది. మెరిట్ స్కాలర్ షిప్పుల సంఖ్య 246 నుండి 7,500 లకు పెంచబడింది. అంటే ఇదివరకు దీనికి 50 వేల రూపాయలుమాత్రం కేటాయింపుతుంటే, ఇప్పుడది 10 లక్షలకు పెంచబడింది. సంవత్సరానికి రూ 1500 ల

—8 వ 7-వ పేజీలో



గూడూరు 'సుందరమహల్' థియేటరు ప్రారంభోత్సవానికి విచ్చేసినమంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారికి స్వాగతమిచ్చి తీసుకపోతున్న మేనేజింగు పార్ట్నరు శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డి; వారి సోదరుడు డాక్టరు వేణుగోపాలరెడ్డి

## జిల్లా నాయకుల

# సుడిగాలి సంచారం - ప్రచార సంరంభం

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారి 'నాయకత్వాన' (ఈ మాట మాదిగాదు), జిల్లా పరిషత్తు ఛేర్మను, అనేకమంది సమితి అధ్యక్షులు, జిల్లాలోని వివిధ సమితులలో సుడిగాలి సంచారం జరిపి, ప్రచార దుమారం రేపారు.

అనుచరబృందం తాలనేతవరకే మనం అవలంబించేది.

వీరి ఈ సంచారంలోని ఉపన్యాసాలు తెలుసుకొన్నప్పుడు కొంత వినోదం కలుగుతుంది. వీరిలో శ్రీసంజీవరెడ్డిగారు స్వతంత్ర

—8 వ 7 వ పేజీలో

### 'యదార్థవాది'

ఈ జిల్లా కాంగ్రెస్, పంచాయతీరాజ్యం బృందానికి అన్నిచోట్ల గొప్ప స్వాగత సత్కారాలు, విందులు జరిగినవి. పొదిలి, కనిగిరి, వెలిగండ్ల, వరికుంటపాడు, ఉదయగిరి, తోటపల్లిగూడూరు, చేజర్ల, కోట సమితులలో వీరి పర్యటన జరిగింది. ఈ అన్నిచోట్ల నుండి వచ్చిన వీరి పర్యటన వివరాలను ప్రకటించాలంటే పత్రిక చాలదు. అందువల్ల మా పాఠకులకు ఈవారం విశేషాలనుమాత్రం నివేదిస్తాము.

ఈ యువనాయకుల ఈ పర్యటన విషయంలో రెండువారాల క్రితం మేము వెలిబుచ్చినసందేహం నిజమేనని మాకొచ్చిన వార్తలవల్ల ధృవపడుతున్నవి. రాబోవు పంచాయతీ ఎన్నికలలో స్థానాలన్నీ సమీకరించుకొని పటిష్టం గావించుకోవడమే ఈ పర్యటనోద్దేశ్యమని అంటున్నారు. దీనితో మనకు సంబంధంలేదు; ఇందులోని అంతరంగిక రాజకీయాలతో అంతకుముందే మనకు నిమిత్తం లేదు. స్వార్థం పరమార్థం అన్నట్లు, పంచాయతీలలో వీరి ప్రాబల్యం కాంగ్రెస్‌కూ లాభదాయకమే అవుతుంది. అయితే ఆ ప్రాబల్యానికి అనుచితమార్గాలు

## ...ర విశేషాలు

### ...బ్యాంకుకు తిరుగా శ్రీ దశరథ ...-నెల్లూరుబ్యాంకుకు క్రొత్త ...హించని మినహాయింపులు

...వతలతో ప్రత్యక్ష ..., కొల్లాది ఖర్చు ...వృద్ధిచేయగల కార్య... సమస్యలను ...చాలనే ముఖ్య ...రెడ్డిగారి సంక ...కల్గించినట్లు ...లు మున్నగు సమస్య ... గతవారంలో ఢిల్లీలో ...త్రులు, తదితర సీనియర్ ...శంలో మంత్రులు సంచా ...ద్యుల సమస్యలు పరిష్క ...వముఖంగా చర్చలు

...బ్యాంకు అధ్యక్షు ...కటరెడ్డి, ఉపాధ్యక్షు ...సుబ్బరామరెడ్డి 29



...గారు

...రెడ్డి

తేది ఎన్నికైనారు. పోటీగీటీ లేనందున, అంతా ఏకగ్రీవంగానే జరిగిపోయింది. ఇ. సి. మెంబర్లుగా అధ్యక్ష ఉపాధ్యక్షులుగాక, శ్రీయుతులు దువ్వూరు బాలరామిరెడ్డి, తమ్మలదగ్గ గోపాలకృష్ణయ్య, ఎజా. వెంకటరత్నంనాయుడు, వేమిరెడ్డి అయ్యపరెడ్డి, వి. రామసుబ్బారెడ్డిగారలు ఎన్నుకోబడినారు. క్రొత్తకార్యవర్గంలో కనబడనివారు — శ్రీయుతులు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, గాదిరాజు సింహాద్రి రాజు, దువ్వూరు వీరరాఘవరెడ్డి, వి. సుబ్బారాయలు నాయుడుగారలు.

క్రొత్తకార్యవర్గం ఎన్నిక మంత్రి శ్రీ పి. సి. సలహానుసరించి జరిగిందని తెలుస్తున్నది. అవిరళాహిని శ్రీ చంద్రశేఖరరెడ్డి పూహించనేలేరంటారు అభిజ్ఞులు.

### రాష్ట్ర సహకార బ్యాంకు

రాష్ట్ర సహకార బ్యాంకుకు అధ్యక్షులుగా శ్రీ ...వాల దశరథ రామరెడ్డిగారు మళ్లీ ఏకగ్రీవంగానే ఎన్నికయినందుకు

—8 వ 7-వ పేజీలో

For Comfort & Quality
Variety of
Chrome & Leather
Suit Cases & Holdals
of
Gold Filled Co,
of Bombay.
Please Visit:
NIRMALA COFFEE WORKS
TRUNK ROAD - NELLORE.
Tel: 138.

